సాక్షి కడప-అన్నమయ్య వార్త

తెలుగు దినపత్రిక

శనివారం 07 మార్చి 2026

ఉత్సాహంగా మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

కడప కార్పొరేషన్ మార్చి 6 ప్రభాతవార్త:

ఎపి ఎన్ జి జిఓస్ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పి.నిత్యపుజయ్య, జిల్లా మహిళా విభాగం చైర్మన్ బి.కృష్ణకుమారి, కన్వీనర్ ఎన్.ఎం.సునీత ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని 2 వ రోజు కడప మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా ఉద్యోగులకు త్రో బాల్, టగ్గా ఫర్, జవాలింగ్ త్రో విభాగాల యందు క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి టీ. శ్రీనివాసులు, డి. పద్మనాభరావు, ఎన్. రాజశేఖర్, కే. సుహాసిని కుమారి సిటీ అధ్యక్షులు కే. చిన్నయ్య, కార్యదర్శి సాంబశివరావు, కార్యదర్శి, నవీన్ ఆచారి, సంగీత, సైలేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సొప్పలమ్మ గుడిలో శాంతిహోమాలు

నిమ్మనపల్లె మార్చి 6 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లెలో కొలువైన సొప్పలమ్మ గుడిలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా రెండవరోజైన శుక్రవారం శాంతిపూజలు, అభిషేకాలు జరిగినట్లు దేవాలయ నిర్మాణ కర్త, దర్మకర్త పల్లపు రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా బెంగుళూరు నుంచి విచ్చేసిన దాదాపు 20మంది వేదపండితులు ప్రత్యేకంగా శాంతిపూజలు, వివిధ రకాల మంత్రాలతో ఆ సొప్పలమ్మకు పాత్రను చేశారు. దాదాపు 101 కలశాలతో పూజలు నిర్వహించారు. గ్రామస్థులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రసాద వితరణ జరిగింది. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ రకాల వాయిద్యాలతో ఉత్సవాలు జరిగాయి. ఈనెల 26నుంచి 29వరకు గంగజాతర జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పి దీరజ్ కునుబిల్లిలు

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

మహిళలపై నేరాలు చిన్న దశల నుంచి ప్రారంభమైన పెద్ద నేరాలకు దారితీసే అవకాశం ఉన్నందున సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి మొదటి దశలోనే అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలని ఆర్టీసి బస్టాండు సమీపంలో జ్ఞానాభిక డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్స వారోత్సవాలల్లో భాగంగా మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పి ధీరజ్‌కునుబిల్లీతో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. నేరాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే శక్తి టీమ్‌కు లేదా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించాలని కోరారు. దీనిపై ప్రతి ఒక్కరూ స్నేహితులు, సమాజంలోని ఇతరులకు కూడా ఇలాంటి విషయాలను వెంటనే తెలియజేసి అవగాహన కల్పించాలని సూచించారు. కృత్తిమ మేధస్సు(ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. విజ్ఞాన శాస్త్రంలో ఉన్న పరిణామ సిద్ధాంతం ప్రకారం మనం ఉపయోగించని అవయవాలు క్రమంగా పనికిరాని స్థితికి చేరుతాయని చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడంతో పాటు మన ఆలోచనా శక్తిని, దృష్టి కేంద్రీకరణను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సోషల్ మిడియాలో తప్పుడు ఖాతాలు, తప్పుడు సమాచారాలు సులభంగా సృష్టించబడుతున్నాయని తెలిపారు. ఫోటోలు, సందేశాలు,సంభాషణలను సులభంగా రూపొందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి విషయాలకు దూరంగా ఉండాలన్నారు. పుంగనూరుకు చెందిన ఓ విద్యార్థిని ప్రస్తుతం బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

చదువుతున్నానని, భవిష్యత్తులో ఐఏఎస్ అధికారి కావాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపింది. జీవితంలో ఒక స్థాయికి చేరుకోవాలంటే ఒక్కో మెట్టు జాగ్రత్తగా నిర్మించాలి చిన్న తప్పిదం జరిగినా మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. వాహనాలను వేగంగా నడపడం, చెడు అలవాట్లు చేసుకోవడం వంటి వాటితో కొంతమంది పెడదారిన పడుతున్నారని తెలిపారు. ఇలాంటి విషయాల్లో ప్రజల సహకారం కూడా అవసరమని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎం.వెంకటాద్రి, మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ శంకరమ్మ లయ్య, జ్ఞానాభిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, శక్తి టీమ్ ఎస్ఐ గాయత్రి, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించే ప్రయత్నం : మంత్రి

రాయచోటి మార్చి 6 ప్రభాతవార్త

దేశంలోనే తొలిసారి విద్యుత్ చార్జీలను తగ్గించే ప్రయత్నం జరుగుతున్నదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నది అన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కొనియాడారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు కూటమి ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. అంతేకాకుండా ట్రూడౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్‌ను రూ.1.50కు తగ్గిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలియజేశారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.4.70కు కొనుగోలు చేస్తోందనారు. రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందన్నారు.అంతేకాకుండా రాష్ట్రంలో రిన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా మరో రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం ఇస్తోందని తెలియజేశారు.

రేషన్ బియ్యం, రాగులు, జొన్నలు స్వాధీనం

పీలేరు మార్చి 06 ప్రభాతవార్త:

పీలేరులో ప్రభుత్వ చౌక బియ్యం నిల్వలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి భారీగా బియ్యం, రాగులు, జొన్నల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ బియ్యం, రాగులు, జొన్నల నిల్వల ముందస్తు సమాచారం ఆధారంగా విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం శుక్రవారం స్థానిక మదనపల్లి మార్గంలోని ఓ ప్రైవేటు గోదాములో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సుమారు 9,905 కేజీల రేషన్ బియ్యం, రాగులు, జొన్నలు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ప్రభుత్వం వినియోగదారులకు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని కొందరు దుర్వినియోగం చేస్తూ అక్రమంగా గోదాములో నిల్వ ఉంచుతున్నారన్న సమాచారం అందడంతో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేశారు. ఈ తనిఖీలో గోదాములో ఎక్కువ మోతాదులో రేషన్ బియ్యం నిల్వ ఉండటాన్ని గుర్తించిన అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు అధికారులు తెలియజేశారు. చౌక బియ్యం అక్రమ నిల్వలకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పీలేరులో పట్టుబడింది చౌక బియ్యం బస్తాలు

కన్నుల పండుగగా రథోత్సవం

రామసముద్రం,మార్చి 6 ప్రభాతవార్త

మండలం, చంబకూరు గ్రామంలో గురువారం శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు బృందం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, తేరులో కొలువు ఉంచి పురవీధులలో గోవింద నామస్మరణలతో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.రథోత్సవానికి తిల కించడానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

రుణాల మంజూరులో వేగం పెంచాలి

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త.

బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా మహిళల ఆధ్వర్యంలో నడపబడే సంస్థలకు రుణాల మంజూరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అయినందున బ్యాంకులు వ్యవసాయం, ఉద్యానవన పంటలకు ఇచ్చే రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలు చేరుకోవడం లేదన్నారు. తప్పనిసరిగా ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకులు తమ వద్దనున్న ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం దరఖాస్తులను, ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి యోజన దరఖాస్తులను వెంటనే ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద 8245 లబ్ధిదారులకు గాను ఏప్రిల్ 01 2025 నుండి డిసెంబర్ 31 2025 వరకు 436 కోట్ల రుణాలు మంజూరు చేశామని ఎల్డిఎం కలెక్టర్కు వివరించగా పూర్తి లక్ష్యాలు చేరుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. చేనేత పరిశ్రమకు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలను పూర్తిగా అందజేయాలని ఎల్డిఎంను ఆదేశించారు. మహిళల ఆధ్వర్యంలో నడపబడే పరిశ్రమలకు అందించే రుణాలను వెంటనే అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకం కింద అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం వల్ల జిల్లాలో రైతాంగానికి అందించే రుణాలపై దృష్టి సారించి లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం ఆంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

లక్కిరెడ్డిపల్లి: మార్చి 06 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాల, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, బాట మాదిగ పల్లె అంగన్వాడి కేంద్రం లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, భోజనంలో ఎక్కడా నాణ్యత లోపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాట మాదిగ పల్లె లోని అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు సక్రమంగా లేకపోవడంతో వారిపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా మేము జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో భోజన వసతులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. కస్తూర్బా పాఠశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ నేను ప్రకారం భోజనం అందుతుందా లేదా అని ఆడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి మెనూలో పప్పును, బియ్యంను సరిపడా వేయాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు అందించే మెనూలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ నాన్సీ నికిత, జిల్లా పౌరసరఫరాల డిఎం వై సుమతి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి తేజస్విని, ఐసిడిఎస్ పిడి హైమావతి, లీగల్ మెట్రాలజీ అధికారి దివ్య, తాసిల్దార్ క్రాంతి కుమార్, ఆర్ఐ రాజేష్, ఐసిడిఎస్ సిడిపిఓ జహరాభి పాల్గొన్నారు.

రాహుకాలాభిషేకాలు

చౌడేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

రాహుకాల సమయంలో శక్తిక్షేతం బోయకొండ గంగమ్మ, పుదిపట్ల వైష్ణవీ మాతా ఆలయాల్లో విశేషాభిషేకాలు జరిగాయి. ఆయా ఆలయాల్లో ఉదయాన్నే అమ్మవార్లకు పంచామృతాభిషేకం, అలంకరణగావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ముడుపులు చెల్లించారు. రాహుకాల సమయంలో పూజలో పాల్గొనడం వల్ల కుటుంబాలు, లోకం సుభిక్షంగా వుంటుందని పండితులంటున్నారు. బోయకొండలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుదిపట్లలో ఆలయ నిర్మాణదాత వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలం దించారు.

కనులపండువగా శ్రీవారి తెప్పోత్సవం

బద్వేలు అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయ ఆవరణంలోని శ్రీవారి పుష్కరిణిలో విద్యుత్ దీపాల అలంకరణ మధ్య తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారిని శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై కూర్చోబెట్టి నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. వందలాది మంది భక్తులు పాల్గొని తెప్పోత్సవాన్ని తిలకించారు. అనంతరం గుర్రపు వాహనంపై శ్రీవారిని ఆలయ వేద పండితులు మొగదలై భరద్వాజ్ బృందం పూలతో అలంకరించి గ్రామోత్సవంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటం వేస్తూ భక్తి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాటకొండు సత్య సంజీవ కుమార్, ఆలయ ధర్మకర్తలు కర్ణమడకల బీనా, మెంటా ప్రసన్న కిరణ్ కుమార్, నల్లి వీరమ్మ, సంపతి వెంకటసుబ్బయ్య, ఆనుగొంది ఓబులేసు, లక్ష్మమ్మ, చిన్న పీరయ్య, నాగయ్యగారి సిద్ధమ్మ, ఈవో రామలింగారెడ్డి పలు శాఖల అధికారులు పట్టణ పోలీసు అధికారులు ,భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

దంపతులకు 14 రోజుల రిమాండ్

కె.వి పల్లి, మార్చి 6 ప్రభాతవార్త:

మండలం వడ్లకుంట పంచాయతీ పరిధిలోని సిబ్బాలవారి పల్లిలో పొలం గొడవలో ఒకరిపై దాడి జరిగిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మల్లెల జయన్న (63) మరియు అతని భార్య సుబ్బమ్మ (55) కలిసి పొలంలో పనిచేస్తున్న పూజారి నాగులపై కొడవలితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో నాగులయ్య తలకు గాయమై ఐదు కుట్లు పడినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కె.వి పల్లి ఎస్ఐ బి.వెంకట శివకుమార్ నిందితులైన జయన్న, సుబ్బమ్మలను శుక్రవారం పీలేరు ఆడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు కె.వి పల్లి ఎస్సై బి. వెంకట శివకుమార్ తెలిపారు. ఈ కేసు ఎస్పీ ధీరజ్ కనుమల్లి, డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, సీఐ లక్ష్మన్న మార్గదర్శకత్వంలో విచారణ జరుగుతోందని తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కె.వి పల్లి ఎస్ఐ వెంకట శివకుమార్ హెచ్చరించారు.

రేషన్ బియ్యం అక్రమ నిలువలపై దాడులు

మైదుకూరు, మార్చి 06, ప్రభాతవార్త:

పట్టణంలో సర్వాయిపల్లిరోడ్డు రేషన్‌డీలర్ షాపు నందు కడప రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కరీములా షరీఫ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు తెల్ల వారుజామున పట్టణములోని సాయినాథపురం ఏరియా సర్వాయిపల్లి రోడ్డు నందు పిడిఎస్ రేషన్ బియ్యం నిల్వ ఉంచి అక్రమముగా రవాణా చేయుచున్నారనే సమాచారము మేరకు కడప విజిలెన్స్ అధికారులు మరియు బద్వేల్ సిఎస్‌డిటి శివశంకర్ అధ్వర్యంలో తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీలలో సాయినాథపురం, సర్వాయిపల్లి రోడ్డుకు చెందిన వ్యక్తి మైదుకూరు, చాపాడు మరియు చుట్టుప్రక్కల గ్రామాల నుండి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు సేకరించి నిల్వ ఉంచి బద్వేల్ మరియు ప్రొద్దుటూరుకు చెందిన హోటళ్లకు అధిక ధరలకు విక్రయించడాన్ని తనిఖీ అధికారులు గుర్తించినారు.ఈ రేషన్ బియ్యాన్ని లెక్కించగా 2550 కిలోలు 53 బస్తాల విలువ సుమారుగా రూ.1,17,530 రూపాయలు ఉంటుందని. తదుపరి పట్టుబడిన పిడిఎస్ రేషన్ బియ్యంను సీజ్ చేసి బద్వేల్ సిఎస్‌డిటి అప్పగించడమైనది వ్యక్తిపై 6(A) కేసు నమోదు చేసి ఎస్ హెచ్ఓ, మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడమైనది. ఈ తనిఖీలలో, విజిలెన్స్ అగ్రికల్చరల్ ఆఫీసర్,లక్ష్మ ణ్ కుమార్, విజిలెన్స్ డిసిటిఓ ఖాజా హుస్సేన్, బద్వేల్ సిఎస్‌డిటి శివశంకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 258 కేసులు, రూ.53250 జరిమానా

కడప క్రైం, మార్చి 6, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవరం నిర్వహించిన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 258 మందిపై కేసులు నమోదు చేసి రూ.53250 జరిమానా విధించడం జరిగిందన్నారు. రాంగ్‌రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్లలో వెళ్లే వారు సీటు బెల్టు తప్పక ధరించాలన్నారు.

మహిళా ఉద్యోగులకు ఘనంగా ఆటల పోటీలు

రాయచోటి మార్చి 6 ప్రభాతవార్త.

పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో మహిళా ఉద్యోగులకు ఘనంగా ఆటల పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈరోజు జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, స్పీడ్ రన్నింగ్, టగ్ ఆఫ్ వార్, త్రో బాల్ మరియు కొన్ని రకాల రెఫిలిటేషన్ గేమ్స్ వంటి వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అన్నమయ్య జిల్లాలోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయచోటి ఎన్జీవో హోమ్‌లో నిర్వహించనున్న సభా కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నామని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో మహిళా విభాగం సభ్యులు మరియు ఫిజికల్ డైరెక్టర్ నరస రాజు, ఏపీ ఎన్జీఓఓస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి జె శ్రీనివాసన్, కోశాధికారి జి నాగేశ్వర్, సహాధ్యక్షులు డి వి శివారెడ్డి,ఉపాధ్యక్షులు పి మహాదేవ, రాజశేఖర్ రెడ్డి,జ్యోతి మహిళా విభాగం చైర్ పర్సన్ యం. ప్రతిభ కుమారికన్వీనర్ జి. పవనకుమారి కార్యవర్గ సభ్యులు పార్వతమ్మ, అర్చన, అంజనమ్మ, సునీత, నీలిమ, సుహాసిని, రెడ్డమ్మ, రత్నమ్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ సమస్యలు అధికారులు పరిష్కరించాలి

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, మార్చి 5 ప్రభాతవార్త

వేదిక ఏదైనా ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే ముఖ్యమని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని జగన్మోహన్ రాజుకు వినతి పత్రం అందజేశారు. బాధితుల సమస్యలను వినతిపత్రం ద్వారా పరిశీలించి సత్వరం అధికారులకు జగన్మోహన్ రాజు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం అధికారులు ప్రజా పరిష్కార వేదికలో ఎలాగైతే సమస్యలు పరిష్కరిస్తున్నారో వీటిని కూడా అలాగే పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎందుకంటే ప్రభుత్వ వేదికైనా, మరే వేదికైనా ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారా లేదా అనేది ముఖ్యమని గుర్తు చేశారు. సమస్య ఏదైనా పరిష్కరించినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అధికారులను కూడా గౌరవం లభిస్తుందన్నారు. పార్టీ నాయకులు కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బాధితులను నేరుగా తీసుకుని వచ్చి జగన్మోహన్ రాజుకు వివరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇడిమడకల , కుమార్ మేడికొండ రవి, సుబ్రహ్మణ్యం, చల్లా సుధాకర్, రామ్ నగర్ నరసింహ ,కరీం , ముల్లగూర సుబ్రహ్మణ్యం , పీరు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న జగన్ మోహన్ రాజు

పులివెందుల డివిజన్‌లో సీఐ బదిలీల జాతర

పులివెందుల, మార్చి 6 , ప్రభాతవార్త :

పులివెందుల డివిజన్ పరిధిలో సిఐల బదిలీల జాతర జరిగింది. శుక్రవారం పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని అర్బన్,రూరల్, ట్రాఫిక్ స్టేషన్ల సీఐలను బదిలీ చేస్తూ కర్నూల్ రేంజ్ ఐజి కోయా ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల అర్బన్‌లో పనిచేస్తున్న సీతారామిరెడ్డిని పులివెందుల రూరల్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అర్బన్ సీఐగా నంద్యాల డిపిటిసి నుంచి కె .శ్రీరామ్ బదిలీ అయ్యారు. ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న హాజీ వల్లీ నీ నంద్యాల డిపిటిసికి బదిలీ చేశారు. కడపలో విఆర్‌గా ఉన్న శాంతిలాల్‌ను పులివెందుల ట్రాఫిక్‌కి బదిలీ చేశారు.బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే శుక్రవారం శాంతిలాల్ ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఒకే సారి డివిజన్ పరిధిలో ముగ్గురు సిఐలను బదిలీ చేయడం సంచలనంగా మారింది.

వైఎస్సార్సీపీ నాయకుడు అనారోగ్యంతో మృతి

పీలేరు, మార్చి 06 ప్రభాతవార్త:

పీలేరు పట్టణం బండ్లవంకకు చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు ఎ. కాటయ్య (45) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాటయ్య శుక్రవారం మృతి చెందాడు. వైఎస్సార్సీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. ఆయన మృతి పట్ల పలువురు వైఎస్సార్సీపీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సేవాశిఖరం డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త

ప్రొద్దుటూరులో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ప్రముఖ వైద్యులు నాగ దస్తగిరి రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మందులు ఇవ్వడం ప్రతి వైద్యుడి పని.. కానీ ఆశను ఇవ్వడం గొప్ప వైద్యుడి లక్షణం అని,డాక్టర్ నాగ దస్తగిరి చేతిలో స్టెతస్కోప్ ఉన్నా, హృదయంలో మాత్రం సేవ అనే ఔషధం ఉందన్నారు. కార్యక్రమంలో మేఐహెల్ప్యూ ఫౌండేషన్ వాలంటీర్లు సుభాన్, అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా, రాజశేఖర్, పురుషోత్తం, ఆది నారాయణ, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, మధన్ పాల్గొన్నారు.

ప్రైవేట్ మండపంలో నిర్వహించడం సిగ్గుచేటు

పెండ్లిమర్రి, మార్చి 6, ప్రభాతవార్త:

వైవీయూ క్యాంపస్‌లో జరగాల్సిన కాన్వకేషన్‌ను ప్రైవేటు ప్రదేశంలో నిర్వహించడమంటే యూనివర్శిటీ పరువును దిగజార్చడమని వీసీ నియంతృత్వ పోకడలను వీడి యూనివర్శిటీలోనే కాన్వకేషన్ నిర్వహించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు ప్రదేశాల్లో కాన్వకేషన్ నిర్వహించడం విశ్వవిద్యాలయ గౌరవానికి అవమానమని విమర్శించారు. ఇకనైనా ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని కాన్వకేషన్ కార్యక్రమాన్ని వైవీయూ ప్రాంగణంలోనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కరెంటోళ్ల జనబాట

పెండ్లిమర్రి, మార్చి 6, ప్రభాతవార్త:



కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.రమణ పెండ్లిమర్రి మండలంలోని మల్లాయపల్లి గ్రామంలో పర్యటించారు. అసిస్టెంట్ ఇంజినీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో ఎస్ఈ ప్రతి ఇంటిని సందర్శించి రచ్చబండ వద్ద ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యుత్తు సమస్యలను తెలుసుకున్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఉచిత విద్యుత్తు పొందే విధానం, అలాగే విద్యుత్తు భద్రతా నియమాలపై అవగాహన గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి అసిస్టెంట్ ఇంజినీర్ రవి, జూనియర్ ఇంజినీర్ శివ, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

9న మండల సమావేశం

దువ్వూరు, మార్చి 06, ప్రభాతవార్త:

9వ తేదీన సోమవారం దువ్వూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఈ సమావేశంలో మంచినీటి సమస్య, త్రాగునీరు, గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రెవెన్యూ తదితర అంశాలపై చర్చలు ఉంటాయన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని వేళ్తా

వేంపల్లె:మార్చి 06(ప్రభాత వార్త)

జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో నెలకొన్న సమస్యలను టిడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించేందుకు కృషి చేస్తానని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధ్యాయులతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సమావేశం అయ్యారు. బాలుర పాఠశాల చుట్టూ కంపోడ్ వాల్, భవనం పై నుండి తాగునీటికి చెందిన పైపు లైన్ వేయడం వలన లీకేజ్ కావడంతో గదులు నెమ్ము ఎక్కుతున్నట్లు హెచ్ఎం శ్రీనువాసులు రెడ్డి చెప్పారు. పాఠశాలలో 1000 మంది విద్యార్థులు విద్యను అభ్యస్తున్నారని వారికి తాగునీటి సమస్య రాకుండా చేయాలని హెచ్ఎం కోరారు. ఈసందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ వేసవి పూర్తి అయ్యేలోగా విద్యార్థులకు త్రాగునీటి సమస్య రాకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆర్ ఓ ప్లాంట్ ను మరమ్మతులు చేయించడం జరుగుతుందని చెప్పారు. పనులు కూడ త్వరితగతిన ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డికి ఉపాధ్యాయులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మహమ్మద్ ఇనాయతుల్లా, ఫయాజ్, దక్కా రమేష్, పాఠశాల చైర్మన్ బుజ్జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హైస్కూల్ లో క్రీడా దినోత్సవం..

వేంపల్లె మార్చి 06 (ప్రభాత వార్త)

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరుగుపందెం సహా పలు క్రీడా పోటీల్లో పోటీ పడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ "నిత్యం సాధన చేస్తే అసాధ్యం కూడా సాధ్యమవుతుంది" అని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడలు ఆడేటప్పుడు క్రమశిక్షణతో పాటు జట్టు భావనతో ఆడాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం శాంతి, స్వేచ్ఛ, ఐక్యతకు ప్రతీకగా పావురాన్ని ఆకాశంలోకి ఎగురవేశారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు బి.చేతన్ రెడ్డి, బి.చైతన్య రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనూ, క్రీడలలోనూ ప్రతిభ కనబరచి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించాలి

వేంపల్లె:మార్చి 06(ప్రభాత వార్త)

ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు పదోవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తేవాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు రూ 10 వేలు నగదును టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పాఠశాల హెచ్ఎం ప్రసాద్ కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన దృష్టికి తీసుకొని వస్తే అ సమస్యలను టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గంగధర్ రెడ్డి, మహబూబ్ షరీఫ్, తక్కెల షరీఫ్, పాఠశాల కమిటి చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

సుండుపల్లి, మార్చి 06,ప్రభాతవార్త :

జాతీయ భాషోత్సవాలు-2026 సందర్భంగా నిర్వహించిన అన్నమయ్య జిల్లా స్థాయి భాషోత్సవ పోటీల్లో మండల పరిధిలోని రాయవరం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలు రాయచోటి డైట్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జూనియర్ విభాగంలో రాయవరం ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థి షేక్ మహమ్మద్ ఐమన్ మొదటి బహుమతి సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చాడు. సీనియర్ విభాగంలో షేక్ ఉమ్మల్ ఖైర్ మదీహ రెండో బహుమతి, షేక్ జోయ మూడో బహుమతి సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు అన్నమయ్య జిల్లా ఎస్ఎస్ఏ అధికారి మరియు డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్) ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మోమెంటోలు అందజేశారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన రాయవరం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు (ఎంఈఓ-1, ఎంఈఓ-2) మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగరాజు నాయక్ అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.

ఇరువురికి జైలు శిక్ష, జరిమాన

కడప క్రైం, మార్చి 6, ప్రభాతవార్త:

డ్యూటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఒక నెల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ శుక్రవారం ఏడీజే కోర్టు జడ్జి జీఎస్ రమేష్‌కుమార్ తీర్పు ఇచ్చారు. జనవరి 14వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో ఎం.మల్లికారఉ్జన, వేంపల్లి శివ అనే ఇరువురు వేంపల్లె పీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నజీర్ అహ్మద్ విధులకు ఆటంకం కలిగించి హత్యా ప్రయత్నం చేయడం జరిగింది. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులను సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి ముద్దాయిలకుశిక్ష పడేలా చేసినందుకు ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ కానిస్టేబుల్ రాజగోపాల్‌రెడ్డిలను అభినందించారు.

ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించాలి : సీఐ

పెండ్లిమర్రి, మార్చి 6, ప్రభాతవార్త:

ఎఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించాలని పెండ్లిమర్రి సీఐ చల్లని దొర, ఎస్సై తులసీ నాగప్రసాద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాత సంగటిపల్లి గ్రామంలో కళాశాల బృందంచే నాటక ద్వారా ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. తమ కుటుంబలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు, కక్షలకు వెళ్లకుండా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

కోటపోలేరమ్మ తల్లి దేవస్థానం బొడ్డురాయి పునః ప్రతిష్ట

పోరుమామిళ్ల రూరలా మార్చి 6, ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణంలో రంపాడు రోడ్డులో వెలసిన కోట పోలేరమ్మ దేవస్థానం సంబంధించి పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు లో బొడ్డురాయిని శుక్రవారం పునః ప్రతిష్టించారు. ఇంతకుముందు ఉన్న బొడ్డు రాయి రోడ్డు వెడల్పు చేయడంతో అడ్డుగా ఉన్నందున బొడ్డు రాయిని తీసి దాన్ని బాగా తయారు చేయించి ఈరోజు గ్రామస్తుల సమక్షంలో పండితుల వేదమంత్రాలతో పునః ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోరమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ పాల్గొన్నారు. పోలేరమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు బొల్లు రవికుమార్, సంఘ వీరయ్య, అమ్మవారి శాల దేవస్థానం అధ్యక్షులు ప్రసాద్, నీటి సంఘ చైర్మన్ తోటా వెంకటయ్య, మాధవి క్లాత్ షోరూం తులసి సుధాకర్ కుటుంబ సభ్యులు, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు షరీఫ్, బొల్లు నాగయ్య, రైస్ బిల్లు రామ్మోహన,గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలి

సిద్దవటం మార్చి 6 ప్రభాతవార్త:

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ బీటీఏ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి కొండయ్య తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా శుక్రవారం మార్చి 6 వ తేదీ నుంచి మార్చి 12 వరకు జరుగు నిరసన వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పే రివిజన్ కమిషన్ ను వెంటనే నియమించి 30 శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్) ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే మంజూరు చేయాలన్నారు. నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల (ఇఎల్ ఖీస్) బిల్లులు సత్వరమే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

ఐదుగురికి స్వల్ప గాయాలు

సిద్దవటం మార్చి 6 ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం 1 గ్రామ పంచాయతీ సచివాలయం సమీపంలోని రామాలయం గుడి వద్ద బేటాలియన్ స్కూల్ వ్యాన్ ను లారీ ఢీ కున్న ఘటనలో ఐదుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలవగా రామాలయం వద్ద కూర్చొని ఉన్న ఇద్దరు స్థానికులకు తీవ్ర గాయాలయినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర మాలేగావ్ నుంచి తమిళనాడు రాష్ట్రం కాంచీపురానికి గోధుమల లోడుతో వెళ్తున్న లారీ రాంగ్ రూట్ లోకి వెళ్లి మాధవరం నుంచి బేటాలియన్ కు విద్యార్థులను తీసుకుని వస్తున్న పోలీస్ స్కూల్ వ్యానును ఢీ కుంది. ముందుగా లారీ రామాలయాన్ని ఢీ కుని స్కూల్ వ్యాన్ ను ఢీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. బేటాలియన్ పోలీసులు లారీని సిద్దవటం పోలీస్ స్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేశారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

సైబర్ క్రైమ్ పట్ల అవగాహన

వీరాపునాయునిపల్లి మార్చ్ 06, ప్రభాతవార్త:

వీరపునాయన పల్లి మండలంలోని అన్నిమెల గ్రామం నందు శుక్రవారం సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై బి.కృష్ణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ క్రైమ్ నెరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు వివరాలు అడిగిన చెప్పకూడదని ఆయన తెలిపారు అదేవిధంగా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు దొంగల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాడు ఎవరైనా అపరిచితుల పట్ల అనుమానాస్పదంగా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు

రాజంపేట, మార్చి 6 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు శుక్రవారం రిలే దీక్షలకు శ్రీకారం చుట్టారు. సంస్థల పరిష్కారంలో ప్రభుత్వం ఉదాసీనత వ్యక్తం చేస్తుందనిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ విమర్శించారు. రాజంపేట మున్సిపల్ ఆఫీస్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కార కొరకు రెండు రోజులు రిలే దీక్షలో భాగంగా మొదటి రోజు నిరసన వ్యక్తం చేశారు.కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. కష్టానికి తగ్గ ఫలితాలు ఇవ్వడంలో ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పైన జాలి లేదా అని అడిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, కే .ప్రసాదు, ఎన్వి. రమణ, బాలాజీ, రవి, శంకర్ సాలమ్మ ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

కడప కార్పొరేషన్ మార్చి 6 ప్రభాతవార్త:

కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మంత్రి అచ్చెన్నాయుడు పవిత్రమైన తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంపై రాజకీయం చేస్తున్నారని వైసిపి రజక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న రజక ఆరోపించారు. శుక్రవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో మంత్రి అచ్చం నాయుడు అవమానకరమైన రీతిలో శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజును విమర్శించడం సరైన విధానం కాదన్నారు. గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉన్న వారు రాజ్యాంగ బద్ధమైన సంస్థలో ఉన్నత స్థాయిలో ఎన్నుకోబడిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజును ఉద్దేశించి అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. తక్షణమే ఈ వాఖ్యలు వెనుక్కు తీసుకోవాలని.. మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడును వైఎస్సార్ సిపి నాయకులు, రజక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న డిమాండ్ చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 6, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లె వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ కానిస్టేబుల్ రంతుబాషా పట్టుకున్నారు. 25 కేజీల 120 బస్తాలను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డీసీటీవో ఖాజాహుసేన్, ప్రొద్దుటూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివప్రసాద్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మహేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్‌కు వాహనాన్ని తరలించారు. బద్వేలు నుంచి జమ్మలమడుగుకు బియ్యాన్ని తరలిస్తున్న డ్రైవర్ పేర్కొన్నాడు.

నూతన ఉపాధి చట్టం కూలీలకు ఓవరం

తంబళ్లపల్లె మార్చి 6 ప్రభాతవార్త.

విబిజి రాంజీ నూతన ఉపాధి చట్టం ద్వారా జరిగే పనులు కూలీలకు ఓ వరంలా నిలవాలని అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం సూచించారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పై సమీక్ష నిర్వహించారు. మండలంలో నూతన ఉపాధి హామీ చట్టంపై ఆరు వారాల అవగాహన సదస్సుల నిర్వహణ పై ఆరా తీశారు. ఉపాధి హామీలో 125 రోజులు పెంచిన పని దినాలు, ప్రతి ఒక్కరికి పని కల్పించి వారాంతంలో బిల్లు చెల్లింపు, నిరుద్యోగ భృతి, ఉపాధి హామీ చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనుల నిర్వహణలో భవిష్యత్తు ప్రణాళిక స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు పోవాలన్నారు. నూతన ఉపాధి చట్టం పై గోడ రాతలు, విద్యార్థులచే అవగాహన ర్యాలీలు, పాఠశాలలలో విద్యార్థులకు వికసిత్ భారత్ పై పోటీలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులు ఫారం పాండ్స్, చెరువుల కాలువల మరమ్మతులు, పండ్ల తోటల పెంపకం, పశువుల గడ్డి పెంపకానికి ప్రాధాన్యత నివాళులున్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, ఏపీఓ అంజనప్ప, ఈసీ మహేష్, టి.ఎ లు బాలగంగాధర్, పుష్పకుమారి, సుజాత,భూదేవి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పట్టపగలే భూ కబ్జాకి యత్నం

మదనపల్లి క్రైమ్ మార్చి 6 ప్రభాతవార్త.

వంశపార్యపరంగా తనకు సంక్రమించిన భూమిని కొందరు వ్యక్తులు భూకబ్జా చేస్తున్నారంటూ బాధితుడు రామ్మూర్తి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీకి రామ్మూర్తికి, తన అత్త చంగమ్మ రెండున్నర సెంట్ల భూమిని రాసిచ్చిందన్నారు. అయితే ఆ భూమిని ప్రస్తుతం పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు అండతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కొందరు రౌడీ మూకలు పలుమార్లు తన భూమి పైకి వచ్చి గొడవలు చేసి దుర్భాషలాడుతూ ఇది మా భూమి అని ఇవ్వకపోతే నిన్ను చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయాడు.

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

రామసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

మండలం వనగానపల్లికు ఎస్. రాహుల్ (16) పదో తరగతి విద్యార్థి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రాహుల్ తల్లిదండ్రులు విభేదాలతో విడిపోయారు,రాహుల్ తన అవ్వ దగ్గర ఉంటూ మండలంలోని కే సి పల్లె జెడ్పీ హైస్కూల్ లో పదోతరగతి చదువుతున్నాడు. పగురువారం రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు 108 కు సమాచారం అందించి మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గురువారం రోజే రాహుల్ పదో తరగతి హాల్ టికెట్ తెచ్చుకున్నాడని, ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడో అంతుపట్టడం లేదని గ్రామస్థులు అంటున్నారు.రాహుల్ ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడులు

మదనపల్లి మార్చి 6 ప్రభాతవార్త

మదనపల్లి పట్టణం సిటిఎం రోడ్ ఎస్టేట్ నందు శుక్రవారం కడప నుండి వచ్చిన విజిలెన్స్ అధికారులు చేసిన తనిఖీల్లో భారీగా రైస్ మిల్లులో పేదలకు అందాల్సిన ఉచిత బియ్యాన్ని పందికొక్కుల్లాగా కొంతమంది అవినీతి అధికారులు డీటీలు సివిల్ సప్లై అధికారులు కొంతమంది చేతుల్లో ఐదు స్టోర్లు నాలుగు స్టోర్లు ఉండడం వల్ల పేదలకు అందాల్సిన ఉచిత బియ్యాన్ని దొంగ మార్గం ద్వారా వీటిని పాలిష్ పెట్టి శుభ్రపరిచి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు రవాణా చేస్తున్నారని ఇలాంటి రైస్ మిల్లర్స్ పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ బియ్యాన్ని మిల్లులకు తరలించిన అవినీతి సివిల్ సప్లై అధికారులను అలాగే ఏ ఏ స్టోర్ ల నుండి పేదలకు సకాలంలో బియ్యం పంపిణీ చేయలేదు అని వాటిపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి అవినీతి అధికారుల అక్రమ మార్గాల్లో సంపాదనే ధ్యేయంగా ఉన్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికార అధికారపై కఠినంగా శిక్షించాలి అని ఆయన డిమాండ్ చేశారు

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

పులివెందుల, మార్చి 6 , ప్రభాతవార్త :

కార్యకర్తల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎంపీ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిష్కరించడం పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

కలసపాడు, మార్చి 6 ప్రభాతవార్త:

పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎస్సై సుభాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ విధులు,ఎఫ్ఐఆర్ లు, పలు రికార్డులు, ఖైదీలను ఉంచే లాకపు గదులను విద్యార్థులకు చూపించారు. సైబర్ క్రైమ్, మహిళలు, బాలికల, భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, నాగార్జున, అజారుద్దీన్, పీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి : వెంకట్‌యాదవ్

చౌడేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

ప్రభుత్వ బిసీ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌యాదవ్ అన్నారు. విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ఈనెల 9న ఓబీసీ విద్యార్థుల సమస్యల సాధన కోసం నిరాహారదీక్ష నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ సోదరులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీ వసతి గృహాలను అద్దెభవనాల్లో నిర్వహిస్తూ, అరకొర నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళిన కనికరం చూపలేదన్నారు. చివరి ప్రయత్నంగా చేస్తున్న నిరాహారదీక్షా కార్యక్రమానికి బీసీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సరస్వతీ నమోస్తుభ్యం వరదే కామరూపిణీ

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 6 ప్రభాతవార్త

సరస్వతీ నమోస్తుభ్యం... అంటూ విద్యార్థులు అమ్మవారి చెంత మోకరిల్లి ప్రణామం చేసారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ సన్నిధానంలోని ప్రాంగణంలో విద్యార్థుల సమక్షం నందు సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయధర్మాదాయశాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన పూజలో విద్యార్థులకు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం విద్యాకర వస్తువులందించారు. సరస్వతీదేవీ ఆశీర్వచనాలుంటూ లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. చదువును కష్టంతోకాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలదిరోహించాలన్నారు. వేద పండితుడు గోవర్ధన శర్మ, జన్నే సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఆధికార, సిబ్బంది పాల్గొన్నారు.

కార్గో సేవలను మరింత విస్తృతం చేయాలి

పీలేరు, మార్చి 06 ప్రభాతవార్త:

కార్గో సేవలను మరింత విస్తృతం చేయాలని కడప. అన్నమయ్య జిల్లాల ఆర్టీసీ కార్గో అధికారి జనార్థన్ అన్నారు. శుక్రవారం పీలేరు కార్గో కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కార్గో ఆదాయం రోజుకు మదనపల్లె2 డిపోకు రూ.78 వేలు, రాయచోటి రూ.18 వేలు, పుంగనూరు రూ.8 వేలు, పీలేరు రూ.7,300 ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. కార్గో ఆదాయం పెంచేందుకు నేటి నుంచి పది రోజుల పాటు ఆర్టీసీ అధికారులు కార్గోపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కార్గో సేవలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంఈ శరత్ కుమార్, సిబ్బంది జావీద్ రోషన్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

వైభవంగా ద్రౌపతీదేవి కల్యాణ మహోత్సవం

కలికిరి, మార్చి 6, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ మేడికుర్తి క్రాస్ వద్ద జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం జరిగిన ద్రౌపతీదేవి, పాండవుల కల్యాణ మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ద్రౌపతీ దేవి కల్యాణ మహోత్సవ హరికథ ఉభయదారులుగా స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ఆయన సతీమణి ఎ.మంజువాణి, కుటుంబ సభ్యులు వ్యవహరించి రూ.6500 విరాళంగా అందించడం జరిగింది. ఈ మహాభారత యజ్ఞంలో తిరుపతికి చెందిన మద్దిపట్ల ఉషారాణి హరికథలను ఆలపిస్తోంది. ఈ కార్యక్రమంలో తబలిస్ట్ ఆంజనేయులు, హార్మోనిస్ట్ హరిలు పాల్గొన్నారు. శుక్రవారం ద్రౌపతీదేవి, పాండవుల కల్యాణానికి మండలంనుంచి మహిళలు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. వారికి మేనేజర్ వీరభద్రయ్య, ఆయన సతీమణి వాణిలు తీర్థ ప్రసాదాలు అందించారు. దీంతో కల్యాణ మహోత్సవ కార్యక్రమం పచ్చతోరణం, మంగళవాయిద్యాలతో వైభవంగా జరిగింది.

ఇంటి పన్నులు వేగవంతం

కలికిరి, మార్చి 6, ప్రభాతవార్త:

పగలు, రాత్రి అనే తేడా లేకుండా మేజర్ పంచాయతీ ఈవో జి.అశోక్ తన సిబ్బందితో పంచాయతీలోని పురవీధుల్లో ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే పంచాయతీలో 80 శాతం వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో కూడా ఈవో తన సిబ్బందితో ఇంటి పన్నులు వసూలు చేస్తుండడం చూసి ప్రజా ప్రతినిధులు, మేధావులు సైతం ఈవో అశోక్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఈవో అశోక్ మాట్లాడుతూ ఈనెల 15లోగా పంచాయతీలోని ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్, బిల్‌కలెక్టర్ పృధ్వీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్ఎం విద్యార్థినులు ప్రతిభ

కడప మార్చి 6 ప్రభాతవార్త:



యోగి వేమన విశ్వవిద్యాలయం నిర్వహించిన వేమన మంతన 2026 కార్యక్రమంలో వ్యాపార నిర్వహణ విభాగం నందు లీతీతి విద్యార్థినులు మేనేజ్మెంట్ మీట్ నందుద్వితీయ సంవత్సరం కు చెందిన షేక్ ఆఫ్రిన్ ప్రథమ బహుమతి పొందారు. మరియు మార్కెటింగ్ ఈవెంట్ నందు షాధకూన్, లిఖిత రెడ్డి, అనూష ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థినులకు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎం.వి రత్నమ్మ,బోధన ,బోధనేతర సిబ్బంది అభినందించారు.

దేశానికి యువత వెన్నెముక

కడప మార్చి 6 ప్రభాతవార్త:

భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని, దేశానికి యువతే వెన్నెముక అని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ప్రసాద్ పేర్కొన్నారు.కడపలో మై భారత్ మరియు కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా"50 Years of Emergency Ð Lessons for Indian Democracy అనే అంశంపై పోటీలు కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో యువత శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా పరిధిలోని యువత పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన పది మంది యువతిని జిల్లా స్థాయి విజేతలుగా ఎంపిక చేయగా, వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఏపి జేఏసీ బద్వేలు తాలూకా నూతన కమిటీ

చైర్మన్ గా టి.నరసింహారెడ్డి, కన్వీనర్‌గా మాదన విజయకుమార్ ఎన్నిక

బద్వేల్ అర్బన్ మార్చి 06 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఏపీ జేఏసి) బద్వేలు తాలూకా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏపీ జేఏసీ సమావేశంలో తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ జెఏసి బద్వేలు తాలూకా చైర్మన్‌గా టి.నరసింహారెడ్డి (ఏపీఎన్జీవో), కన్వీనర్‌గా మాదన విజయకుమార్ (యుటిఎఫ్), ట్రెజరర్‌గా వి.శివరామిరెడ్డి (ఏపీఎన్జీవో), కోచైర్మన్లుగా పి.వి.కృష్ణారెడ్డి (ఎస్టీయూ), ఎ.పి.సంజీవరెడ్డి (పి.ఆర్.టి.యు), ఎస్.వెంకటేశ్వర్లు (మెడికల్ అండ్ హెల్త్), కె.బ్రహ్మయ్య (పెన్షనర్స్ అసోసియేషన్), కోకన్వీనర్లుగా బి.వెంగయ్య (మెడికల్అండ్‌హెల్త్), ఎస్.జనార్ధన్ (ఏపీఎస్ఆర్టీసీ), వి.వెంకటేశ్వర్లు(రెవిన్యూ), టి.ఎన్.వి.ఆర్.క్రిష్ణ శర్మ (పంచాయతీరాజ్) ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సి.బ్రహ్మానందరెడ్డి (సచివాలయ ఉద్యోగులు) సి.కౌసర్ జహన్ (సచివాలయం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ టి.నరసింహారెడ్డి, కన్వీనర్ మాదన విజయ కుమార్‌లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పిఆర్సీ కాల వ్యవధి ముగిసి మూడేళ్లవుతున్నా నూతన పిఆర్సీని ఏర్పాటు చేయకుండా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 9000 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా చెల్లించాల్సిన 35 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇచ్చే కరువు భత్యాన్ని సైతం సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. మూడు విడతల కరువు భత్యాన్ని సైతం పెండింగ్లో ఉంచడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం సైతం కొనసాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకొని తక్షణమే 12వ పిఆర్సీని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించకపోతే ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధమవుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

మల్లూరమ్మ ఆలయ ఈవో సస్పెన్షన్

: నిధుల గోల్‌మాల్‌పై వేటు

చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త:
మండలంలోని కొత్తపల్లి పంచాయతీ, మాండవ్య నది తీరాన వెలిసిన మల్లూరమ్మ ఆలయ ఈవో కొండారెడ్డిపై దేవదాయ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. ఆలయ హుండీ తాళాలు మాయం కావడం, అమ్మవారి నగదు లెక్కల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కమిషనర్ రామచంద్ర మోహన్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడం, భక్తుల నుంచి ఫిర్యాదులు అందడంతో శాఖాపరమైన విచారణ చేపట్టారు. విచారణ పూర్తయ్యే వరకు కొండారెడ్డిని విధులకు దూరం చేస్తూ, ప్రస్తుతానికి శివయ్యను ఇన్చార్జ్ ఈవోగా నియమించారు.

ఇళ్ల స్థలాల హామీ అమలు చేయాలి

బద్వేలు, మార్చి 6, ప్రభాతవార్త



పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో సుమారు 20 వేల మంది బాడుగ ఇళ్లలో నివసిస్తున్నారని తెలిపారు. వారికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి, ప్రతి ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 4.80 లక్షలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరిట ప్రారంభమైన గృహ నిర్మాణాలకు కూడా వివక్ష లేకుండా బిల్లులు మంజూరు చేసి పూర్తి చేయాలని సూచించారు. అలాగే గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ సమీపంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, పట్టణంలోని ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ నెల 25లోపు సమస్యలు పరిష్కరించకపోతే 20 వేల మందితో భూపోరాటం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లి

చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త :

మల్లూరమ్మతల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ అంటూ వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రార్థించారు. మల్లూరమ్మ తల్లిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకుస్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతరలు తెలుగు సంస్కృతికి ప్రతీకలుగానిలుస్తున్నాయన్నారు. వైభవంగా మల్లూరమ్మ తిరుణాల జరగడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి,విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ తిమ్మారెడ్డి, సర్పంచ్ భూంసాని అంజలి లక్ష్మి మ్మరెడ్డి, ఎంపిటీసి శ్యామ్, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, సర్పంచ్ ముసల్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రమణ, చంద్రారెడ్డి, మహేశ్వర రెడ్డి,దేవేంద్ర రెడ్డి, రమణా రెడ్డి, బయ్యారెడ్డి, పుల్లమ నాయుడు,శివారెడ్డి, కృష్ణారెడ్డి,గురుదేవ, కిరణ్, రెడ్డెప్ప రెడ్డి, ధనుష్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గఫార్, అంజన్ కుమార్, శ్రీరాములు, కిరణ్, రామ్మోహన్,నాగార్జున, పెద్ద రెడ్డెప్ప రెడ్డి, పెద్ద రెడ్డెయ్య,చిన్న రెడ్డెయ్య, వెంకటేసు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేసాపురం పాలేటమ్మ జాతరలో...

చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త:



మండలంలోని కేసాపురం పాలేటమ్మ జాతరలో శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు సుగవాసి బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. జాతరకు విచ్చేసిన వారికి స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు ఘన స్వాగతం పలికి వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి,తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ పాలేటమ్మ తల్లి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజసుభిక్షంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. వైభవంగా జాతర జరగడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు బాబురెడ్డి, విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ తిమ్మారెడ్డి, ఎంపిటిసి రెడ్డెప్ప,జగదీష్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, రామాంజులు రెడ్డి, సీతాపతి రెడ్డి,ఆనంద రెడ్డి,రమణ యాదవ్, ఈశ్వర్‌రెడ్డి, డా పెద్దిరెడ్డి, ఖాజాపీర్, ఖాజా మొహిద్దీన్, మోహన్, మల్లికార్జున, సుబ్బయ్య, శివారెడ్డి, జేసిబి శేఖర్, దశరథ, నర్సరీ రమణ, చిన్న రుసుపల్లె అంజి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన మున్సిపల్ వైస్‌చైర్మెన్

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మున్సిపల్ వైస్‌చైర్మెన్ జింక వెంకటచలపతి కలిశారు. శుక్రవారం తిరుపతిలోని మాజీ మంత్రి నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వెంకటచలపతి మాట్లాడుతూ తనను పుంగనూరు నియజకవర్గ పరిశీలకులుగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. నియోకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక ఎన్నికలో వైకాపా వైకాపా గెలుపుకు నిరంతరంగా కృషి చేస్తానన్నారు. 2029లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు బాబ్జాన్ పాల్గొన్నారు.

10 న సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

సంబేపల్లి మార్చి 6 ప్రభాతవార్త
సంబేపల్లి మండలంలో 20వ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం ఈ నెల 10వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 17 గ్రామ పంచాయతీలకు సంబంధించి 1.4.2024, నుండి 31.3.2025 వరకు ఒక ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీరాజ్ వ్యవస్థలో గుర్తించిన పనులు, గృహ నిర్మాణ పథకం సంబంధించిన ఆడిట్ అంశాలపై సామాజిక తనిఖీ బృందం 26.11. 2025 నుండి 5.2.2025 వరకు పనులకు సంబంధించి ఆడిట్ నిర్వహించడం జరిగింది. పదో తేదీ మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో బహిరంగ సమావేశం లో తెలియజేయడం జరుగుతుందన్నారు.

మొయిళ్ల కాలువలో ఉచిత వైద్య శిబిరం

వైవీయూ, మార్చి 06, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడం ఎంతో అవసరమని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ యోగి వేమన విశ్వవిద్యాలయం యూనిట్ 6 జాతీయ సేవా పథకం కార్యక్రమం ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్.దాక్షాయణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం మొయిల్లకాలువ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సేవలో వైవీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిత్యం ఉంటున్నారని, వారి సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పద్మ యూనిట్ 6పీవోను అభినందించారు. వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ నిపుణుడు పి.గీతాకుమార్, చర్మవ్యాధి నిపుణురాలు ఎం.జ్యోతి , వైవీయూ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఎస్.నరేష్ కుమార్ రెడ్డి రోగులను పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించారు. జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్, బయో కెమిస్ట్రీ విభాగాల చెందిన పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు ప్రజలకు బ్లడ్ గ్రూపింగ్, హీమోగ్లోబిన్ అంచనా, గ్లూకోజ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు రక్తపోటు, చర్మ సమస్యలు, ఎముకల సమస్యలు తదితర వ్యాధులపై వైద్య పరీక్షలు చేసినందుకు వైద్యులకు, విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి బాష, డా.రాజగోపాల్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దగ్గరైతే మృత్యువుకు చేరువైనట్లే

రాజంపేట, మార్చి 6, ప్రభాతవార్త:



మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు ఎవరు దగ్గరైనా మృత్యువుకు చేరువైనట్లేనని ఎక్సైజ్ శాఖ కడప డిప్యూటీ కమిషనర్ జయరాజ్ హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు, సమాజంలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తుందని తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆయన సూచించారు. కడప అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ డి పి ఎస్ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల తయారీ, రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, ఈ నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రాజంపేట సీఐ మల్లిక మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. చదువులో లక్ష్యాలు ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి మంచి లక్ష్యాలతో జీవితాన్ని నిర్మించుకోవాలని తెలిపారు. విద్యార్థులలో మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల దృక్పథం ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద పాల్గొన్నారు.

దోమల నివారణ చర్యలు ఎక్కడ

పోరుమామిళ్ల రూరల్ ,మార్చి 6 ప్రభాతవార్త:



పట్టణంలో రంగసముద్రం, పోరుమామిళ్ల పంచాయతీల తో పాటు మండలంలో ఏ గ్రామం లోనైనా విపరీతమైన దోమల ఎక్కువై వాటి వలన, రకరకాల అంటువ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆగ్రహం చెందారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో రోడ్డుపైన ఐదు గంటలు దాటితే ఒక్క నిమిషం ప్రజలు నిలబడిన, దోమలతో సంగీతం, పందులతో సహజీవనం అన్న రీతిలో దోమలు ఎక్కువయ్యాయి. మండల అభివృద్ధి అధికారి, ఏవో రమణయ్యకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విన్నత పత్రం అందించడం జరిగింది. దోమలపై, ఫాగింగ్, స్ప్రేయింగ్, చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, సఫా, వెంగయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

10న మండల సర్వసభ్య సమావేశం

చాపాడు. మార్చి 6. ప్రభాతవార్త :
స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనం నందు ఈనెల10వతేదిన మండల సభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దివిజాసంపతి (ఎఫ్,ఏ,సి) ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, శాఖలకు సంబంధించి సమగ్ర నివేదికతో హాజరుకావాలని తెలిపారు.

వైసిపి పరిశీలకునిగా పోలా శ్రీనివాస్ రెడ్డి

రాజంపేట,మార్చి6 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డిని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకునిగా నియమిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు శుక్రవారం ఆయనకు అందాయి. గతంలో కూడా పొద్దుటూరు పరిశీలకులుగా శ్రీనివాసరెడ్డి పనిచేశారు. రెండోసారి తిరుపతి నియోజక పరిశీలకులుగా నియమించినందుకు ఆయన పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం వమ్ము చేయకుండా తిరుపతి లో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు అంకితభావంతో పనిచేస్తానన్నారు.

జిల్లా వ్యవసాయ కార్యాలయం ప్రారంభం

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని రైతులకి అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి పొందే సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఆదునిక వ్యవసాయ సాగు పద్ధతిలో అధిక దిగుబడి పొందే విధంగా పంటలు సాగు చేయాలన్నారు. వేసవిలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు రమేష్ రాజు, రమేష్, ఏఓలు నవీన్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన నాయకులు

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల పోరం కార్యదర్శి విఎస్.రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు మయూరి రఘునాథ్‌రెడ్డి, వైసిపి ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జునలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మదనపల్లె నియజకవర్గంల వైకాపా బలోపేతంపై చర్చించారు. మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్‌తో కలిసి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. రచ్చబండ, కోటి సంతకాల సేకరణ, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై చేసిన నిరసన కార్యక్రమాలు గురించి పెద్దిరెడ్డికి తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని విఎస్‌రెడ్డి, మయూరి రఘునాథ్‌రెడ్డి, ఆవుల మల్లికార్జునలకు పెద్దిరెడ్డి సూచించారు.

పోలీసులంటే భయం కాదు.. భరోసా

మదనపల్లెక్రైమ్, మార్చి 6 ప్రభాతవార్త.
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మదనపల్లె డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రారంభించారు, పోలీసు వ్యవస్థలో వాడుతున్న అత్యాధునిక సాంకేతికతను విద్యార్థులకు స్వయంగా వివరించారు. పోలీసులు నిత్యం వాడే .303 తుపాకులు మొదలుకొని, శక్తివంతమైన ఏకే47, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్, 9 ఎంఎం పిస్టల్స్ మరియు టియర్ గ్యాస్ గన్‌లను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఏఆర్ సిబ్బంది ఆయుధాల పనితీరును విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు దేశ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలీసులంటే భయం కాదు, భరోసా ఉండాలన్నారు. నేరాలను అరికట్టడంలో టెక్నాలజీ ఎంత కీలకమన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆపద వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. రాయచోటి, మదనపల్లి సబ్ డివిజన్ల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులను వసూలు చేయడమే లక్ష్యం

నిమ్మనపల్లి మార్చి 6 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలంలో ఇంటి పన్నులను వసూలు చేయడమే లక్ష్యమని పిడిఓ నాగరాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మనపల్లిలో ఇంటి పన్నులు వసూలు. గృహస్తులు నుండి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా చేస్తున్న పిడిఓ నాగరాజు కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, తనిఖీ చేస్తున్న డీయల్పీవో నాగరాజు ఆదేశిస్తూ..ప్రతి పీడీఓ మీ గ్రామ పంచాయతీలలో ప్రతి యజమానితో మాట్లాడాలి, అవగాహన కల్పించి వారి నుండి ఇంటి పన్నులు, పన్నేతరములు వసూలుకి కృషి చేయాలని సూచనలు జారీ చేశారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోండి

తంబళ్లపల్లె మార్చి 6 ప్రభాతవార్త ః



విద్యార్థి దశ నుండే విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో చట్టం, న్యాయం, ధర్మాన్ని అనుసరించి ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ టి అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లి హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో చట్టాలపై అవగాహన, మహిళా చట్టాలు, ఫోక్సో చట్టం, పోలీసు కేసులు నమోదు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు తదితర అంశాలపై కూలంకషంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు చట్టాలను గౌరవించి సన్మార్గంలో పయనించి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు పానీయాల పంపిణీ

చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త:



మండలంలోని కేశాపురం గ్రామం దేవళం పేటలో జరుగుతున్న పాలేటమ్మ తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు, చిన్నమండెం టీడీపీ నాయకులు అక్రం ఖాన్ ఆధ్వర్యంలో వేలాది భక్తులకు చల్లని మజ్జిగ మరియు శరభత్ పంపిణీ చేసి వేసవి తాపం తీర్చారు. పవిత్రమైన తిరునాళ్లకు విచ్చేసిన భక్తులకు సేవ చేయడం మా భాగ్యంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి. శ్రీను, శివ. ఫీల్డ్ అసిస్టెంట్ నాజిమ్ ఖాన్. ఖదీర్ ఖాన్. తమజీర్ ఖాన్. జియాల్లా ఖాన్. ఫిరోజ్ ఖాన్. అర్షద్ ఖాన్.మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ మహిళల ఆరోగ్య రక్షణ దిశగా మహత్తర అడుగు

ప్రొద్దుటూరు మార్చి 6 ప్రభాతవార్త

భారతదేశ మహిళల ఆరోగ్య రక్షణ దిశగా గర్భాశయ కంట క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం అజ్మీర్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా అజ్మీర్ కు చెందిన మనీషా రావత్ తొలి టీకా పొందిన వ్యక్తిగా నిలిచారన్నారు ఈ టీకా ద్వారా మహిళలను గర్భాశయ కంట క్యాన్సర్ నుండి రక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు దేశంలోని మన అమ్మలు అక్కచెల్లెళ్ల ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు బీజేపీ నాయకులు మూవీ రెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర నాయకురాలు సివి జయలక్ష్మి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు శివకుమార్ యాదవ్ కార్యదర్శి మోహన్ కృష్ణ సంజీవ్ గౌడ్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె ఏపీ జేఏసీ రథసారథులుగా సి. రెడ్డిశేఖర్, పోకల మధుసూదన

మదనపల్లెక్రైమ్, మార్చి 6 ప్రభాతవార్త.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మదనపల్లె యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగాయి. ఈ సమావేశంలో మదనపల్లె యూనిట్ చైర్మన్‌గా సి. రెడ్డిశేఖర్, జనరల్ సెక్రటరీగా పోకల మధుసూదన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోచైర్మన్లు గా ఎం. శివప్రసాద్, నరసింహారెడ్డి, రవి ప్రకాష్, నరసింహులు, విజయ్ కుమార్, చలపతి, మధు రవాణి, జి. నాగరాజు, విజయ్ కుమార్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా శశి శేఖర్, ఉపాధ్యక్షులుగా బి.టి. నరసింహులు, కె. హేమలత, ఎం. అశోక్, భాస్కర్, బి. వెంకటరమణ, రాజేశ్వరి, రెడ్డప్ప రెడ్డి, రమాదేవి, రామచంద్రారెడ్డి, గిరి వర్ధన్ నాయుడు, మోహన్ రెడ్డి, సుధాకర్, ఎన్. విజయ్ కుమార్ రెడ్డి, చిన్నప్ప, జాయింట్ సెక్రటరీలు గా సి. భాస్కర్ రెడ్డి, ఎం. వెంకటరమణ, లీలావతి, శేఖర్‌రెడ్డి, రవీంద్ర, గోపాల్, టి. నాగరాజ, ఆనందరెడ్డి, విద్యాధరరావు, కె. విజయ, మోహన్, పి. వెంకటయ్య, రవి నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డిశేఖర్, పోకల మధుసూదన లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, మరియు పెన్షనర్ల న్యాయమైన హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం అన్నారు. ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాల సాధనలో రాజీ పడకుండా పనిచేస్తామన్నారు.

నిరుపేద ఆర్యవైశ్య వ్యాపారస్తులకు అండగా ఉంటాం

బద్వేల్ అర్బన్ మార్చి 06 ప్రభాతవార్త :



బద్వేల్ పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యుల స్వయం ఉపాధి కొరకు డిసిసి బ్యాంక్ ద్వారా లోన్లు అవసరమైన వాహనాలకు, షాపులకు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు, యోగివేమన యూనివర్సిటీ ఈసీ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు శుక్రవారం తెలిపారు, ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఇటీవల స్వయం ఉపాధి కొరకు కొందరికి ఆటోలకు డిసిసి బ్యాంకు ద్వారా లోన్లు ఇప్పించడం జరిగిందన్నారు, పట్టణంలో ఆర్యవైశ్యులకు ఎవరికైనా షాపులు కొరకు గానీ వాహనాల కొరకు గానీ ఆటోల కొరకు గాని బ్యాంకు లోన్లు కావాలంటే తాము వారికి అవసరమైన లోన్ల సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు, ఈ అవకాశాన్ని నిరుపేద ఆర్యవైశ్యులు తమ స్వయం ఉపాధి కొరకు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

పోలీస్‌స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

యర్రగుంట్ల మార్చి 6, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా పోలీసులు వినియోగించే ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు యర్రగుంట్ల పోలీస్ స్టేషన్లో సీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో అవగాహన కల్పించారు. పోలీసుల విధులు, ప్రజల భద్రత కోసం చేపట్టే కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయాలలో డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో జిల్లా ఫస్ట్



చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న లాంగ్వేజ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా మల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో సెలెక్ట్ అయి,శుక్రవారం రాయచోటిలోని డైట్ కాలేజీ నందు తెలుగు భాష పై జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో పాల్గొని ఈ పాఠశాల విద్యార్థులు జిల్లా ఫస్ట్,సెకండ్ ,థర్డ్ బహుమతులను సాధించారు. ఫస్ట్ రీఓర్షిత 7వ తరగతి, సెకండ్ ప్రైజ్‌వి రెడ్డి రోహిత్ 8 వ తరగతి, థర్డ్ ప్రైజ్ తీయోగనంద 8వ తరగతి లు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులను మరియు తెలుగు ఉపాధ్యాయుడు శి నరేంద్ర లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తీ రెడ్డెన్న ,ఉపాధ్యాయులు అభినందించారు.

పాడి రైతులు సూచనలు పాటిస్తే అధిక లాభాలు

ముద్దనూరు, మార్చి 06 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొందలకుంట గ్రామంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేల్పుచర్ల పశు వైద్యులు వాస శ్రీనివాస తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి రాజా తిమ్మారెడ్డి పాల్గొని పాడి రైతులు లేగ దూడలను శాస్త్రీయ పద్ధతిలో పెంచి ఆరోగ్యవంతంగా ఉన్న దూడలను పరిశీలించి ఆ పాడి రైతులను మరింత ఉత్సాహపరిచేందుకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి రైతులు తప్పకుండా లేగ దూడలను పుట్టినప్పటినుంచి సరైన మోతాదులో పోషకాలు అందించి ఆరోగ్యవంతంగా చూసుకుంటే మంచి లాభాలను పొందవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రాజశేఖర్,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఒంటిమిట్ట మార్చి 06 ప్రభాతవార్త
ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26వ తేదీ, నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్నాయి. ఈ తరుణంలో బ్రహ్మోత్సవాల వాహన సేవల పట్టికను టీటీడీ శుక్రవారం విడుదల చేసింది. 24వ తేదీ రామాలయంలో కోయిలాల్వార్ తిరుమల సేవలు పర్యవేక్షకులు నిర్వహిస్తున్నారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో మార్చి 26వ తేదీ ద్వజారోహణం, అంకురార్పణతో శ్రీరామనవమి ఉత్సవాలకు అర్చకుల పరిరక్షణలో టీటీడీ నాంది పలుకుతోంది. బ్రహ్మోత్సవాల కాలంలో వాహన సేవలు ఉదయం 7:30 నుంచి 9:30 వరకు రాత్రి 7:00 గంటల నుంచి 9:00గంటల వరకు ప్రారంభిస్తారు. ఉత్సవ వాహన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 27వ తేదీ ఉదయం ద్వజావరోహణం (ఉదయం 9:30 నుంచి 10: 15 వరకు వృషభ లగ్నంలో) 11:00గంటల నుంచి 12 :00గంటల వరకు శ్రీరామనవమి, సాయంత్రం 4:00 గంటల నుంచి పోతన జయంతి, కవి సమ్మేళనం. రాత్రి శేష వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణుల గ్రామోత్సవం.28వ తేదీ ఉదయం వేణుగానాలంకారము, రాత్రి హంస వాహనంపై గ్రామోత్సవం, 29వ తేదీ ఉదయం వటపత్ర సాయి అలంకారం, రాత్రి సింహ వాహనంపై గ్రామోత్సవం, 30వ తేదీ ఉదయం నవనీత కృష్ణ అలంకారము, రాత్రి హనుమంత వాహనంపై గ్రామోత్సవం, 31వ తేదీ ఉదయం మోహిని అలంకారం, రాత్రి గరుడ వాహనంపై గ్రామోత్సవం, ఏప్రిల్ 01వ తేదీ ఉదయం శివ ధనుర్బాలంకారము, మధ్యాహ్నం 3:15 కు కాంత కోరికలు, స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు కార్యక్రమం, సాయంత్రం 6:30 నుంచి 8:30 వరకు కోలాహలంగా సీతారామ కళ్యాణం, రాత్రి గజవాహనంపై గ్రామోత్సవం, 02వ తేదీ రథోత్సవం, 03వ తేదీ కాళీయ మర్దన అలంకారము, రాత్రి అశ్వ వాహనంపై

గ్రామోత్సవం, 04వ తేదీ చక్రతీర్థ స్నానం, రాత్రి ద్వజావరోహణం, 05వ తేదీ సాయంత్రం స్వామి వారి పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు సమాప్తం అవుతున్నట్లు కావున టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగం పంచుకొని తండోపతండాలుగా తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ వర్గాలు స్పష్టం చేశారు.

సొంతంగా మందులు వాడటం ప్రమాదకరం

బద్వేలు అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని పాపిరెడ్డి పల్లెలో 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా ఫీవర్, లార్వా సర్వే నిర్వహించి, ఇంటింటి పరిశీలన చేశారు. లార్వా ఉన్నచోట నీటిని తొలగించి, తొట్లు, డ్రములు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. దోమల నివారణపై అవగాహన కల్పిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటిని కాచి వడగట్టి తాగడం ఆరోగ్యానికి మంచిదని నరసింహారెడ్డి తెలిపారు. ప్రజలకు 104, 108 సేవలు, గ్రామ ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, కామాక్షి పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 6 ప్రభాతవార్త :
పటటణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నోకల్చరల్ ఫెస్ట్ అయిన ఫ్యూజన్ 2కె-26ను శుక్రవారం జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి ఈ ఫెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ముఖ్య అతిధిగా హాజరైన మంజునాథ్ బాపూజి డైరెక్టర్ కెపిఎంజి డెలివరీ నెట్‌వర్క్ ఇండియా, బెంగుళూరు ప్రస్తుత యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత,పని భవిష్యత్తులో మార్పు, ఉద్భవిస్తున్న ఉద్యోగ అవకాశాలు నేటి ప్రపంచపై చాట్ జిపిటి, జెమిని వంటి ఏఐ అప్లికేషన్ల ప్రభావంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఒక వేదిక అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో నిర్వహించిన వివిధ విద్యాసహ పాఠ్యకార్యక్రమాలను విద్యార్థులపై వాటి సానుకూల ప్రభావాన్ని తెలియజేశారు. డాక్టర్ మునిరత్నం మాట్లాడుతూ సాంకేతిక సమ్మేళనాలతో వినూత్న పరిష్కారాలకు దారితీస్తుందన్నారు. ఈ ఫెస్ట్‌లో దాదాపు 1500మంది విద్యార్థులు పాల్గొన్నారని మొదటిరోజు పేపర్ ఫ్యూజన్, కడ్ ఫ్యూజన్, హ్యాక్‌స్ప్రింట్ వంటి సాంకేతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయన్నారు. విద్యార్థులకు ఈ ఫెస్ట్ ఒక శక్తివంతమైన వేదికగా మారిందిన్నారు.

సంస్కృతి పరిరక్షణకు భాషోత్సవాలు

రాయచోటి మార్చి 6 ప్రభాతవార్త.
సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణకు భాషోత్సవాలు ఎంతో దోహదపడతాయని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనురాధ తెలిపారు. శుక్రవారం డైట్ నందు జిల్లాస్థాయి బాషోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భాష ద్వారా సంప్రదాయాలు, చరిత్ర, విలువలు తరతరాలకు చేరవేయవచ్చని ఆమె తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాషోత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ ఏఏఎంఓ అసదుల్లా భాష మాట్లాడుతూ జిల్లా స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మరియు ట్రైబల్ భాషలలో ప్రాథమిక పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు భాషా పరిజ్ఞానంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరిగిందన్నారు.అనంతరం తెలుగు భాషకు సేవ చేసినందుకు ఆర్. రెడ్డయ్య, లోక జగన్నాథ శాస్త్రి, ఇంగ్లీష్ భాషకు సేవ చేసినందుకు పద్మావతి, గంగిరెడ్డి, అలాగే ఉర్దూ భాషకు సేవ చేసినందుకు మహమ్మద్ హసీంలను పూలమాలలతో దృశ్యాలవలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు రహిత జిల్లాగా అన్నమయ్యను తీర్చిదిద్దుదాం

మదనపల్లెక్రైమ్, మార్చి 6 ప్రభాతవార్త.
యువత దేశానికి వెన్నెముక వంటివారని, అటువంటి యువశక్తి మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని మొలకలదిన్నె క్రాస్ వద్ద గల బిడిఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈగిల్ క్లబ్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్లు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, ఒక పూర్తి కుటుంబాన్ని, తద్వారా సమాజాన్ని నిర్వీర్యం చేస్తాయన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణగా ఉంటూ, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. ఎవరైనా పొరపాటున మత్తుకు బానిసలైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, వారిని డీఅడిక్షన్ (పునరావాస) కేంద్రాలకు పంపి సాధారణ జీవితం గడిపేలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. గంజాయి లేదా డ్రగ్స్ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. కూల్ లిప్స్, పొగాకు ఉత్పత్తులు మరియు గంజాయి వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన యమధర్మరాజు చిత్రగుప్తుడు నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మత్తు పదార్థాలకు బానిసలై ప్రాణాలు కోల్పోతే యమలోకంలో ఎలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో హాస్యంతో కూడిన సందేశాన్ని ఇచ్చి అందరినీ ఆలోచింపజేశారు. డ్రగ్స్ కాదు బ్రో.. డ్రీమ్స్ ఎంచుకో అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు సభా ప్రాంగణమంతా మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. సుబ్రమణ్యం, డివైఈఓ వై. లోకేశ్వర్ రెడ్డి, ఈగిల్ సీఐ జి. ప్రసాద్, సీఐలు కళా వెంకటరమణ, రాజారెడ్డి, మహమ్మద్ రఫీ, రవి నాయక్, పలువురు ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర హుండీ ఆదాయం రూ 291665

చిన్నమండెం మార్చి 06 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి గ్రామం లో మాండవ్య నది ఒడ్డున వెలసిన మల్లూరమ్మ జాతర లో భక్తులు అమ్మవారి హుండీ లో వేసిన కానుకలను గురువారం రాత్రి లెక్కించారు. భక్తుల సమక్షం లో హుండీ లెక్కింపు చేసారు. ఈ లెక్కింపులో 2 లక్షల91 వేల 665 రూపాయల నగదు వచ్చి నట్లు యాండోమెంట్ అధికారి శివయ్య తెలిపారు. ఈ మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

మైదుకూరు, మార్చి 06, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, మరియు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్‌మేళలో పలు కంపెనీలు తమ ప్రాతినిథ్యాన్ని వహించగా, ఈ జాబ్ మేళాకు సుమారు 205 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 125 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాంక్షిత బ్లాకులో ఆరు కీలక పురోగతి సూచికల సాధనకు కృషి

లక్కిరెడ్డిపల్లి మార్చి 06 ప్రభాతవార్త
ఆకాంక్షిత బ్లాకు కార్యక్రమం కింద నిర్దేశించిన ఆరు కీలక పురోగతి సూచికలు (కేపీఐ) పూర్తిస్థాయిలో సాధించేందుకు మండల అధికారులు కృషి చేస్తున్నారని నీతి ఆయోగ్ అధికారి నాన్సీ నిఖిత సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోనీ నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) సంపూర్ణతా అభియాన్ 2.క్షలో భాగంగా శుక్రవారం ఆమె పర్యటించారు. మండలంలోని కోనంపేట అంగన్ వాడీ కేంద్రానీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రభుత్వ పాఠశాల, పశు శాఖ కార్యాలయం, రైతు సేవా కేంద్రాలను సందర్శించి అక్కడ అందుతున్న సేవలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను పరిశీలించారు. అలాగే ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాన్సీ నిఖిత మాట్లాడుతూ మండలంలో కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరుగుతున్నాయని చెప్పారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో సంపూర్ణతా అభియాన్ 2. 0 క్షకార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతూ మంచి ఫలితాలు సాధిస్తుందన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి

వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పరస్పర చర్చలు జరిపి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రెడ్డయ్య మరియు మండల కోఆర్డినేటర్ వెంకట్రాం రెడ్డి మరియు ఎంఈఓ చక్రా నాయక్ ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జహ్రాబి, సూపర్వైజర్ దాది బి అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

సంబేపల్లి మార్చి 6 ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాల (ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్) పరీక్షలో మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ తెలిపారు. శుక్రవారం ఉదయం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బరినేపల్లి చందు, తుమ్మ చెట్ల సంధ్య శ్రీ, చెల్లా స్నేహంజలి అనే ముగ్గురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారన్నారు.ఈ విద్యార్థులందరికీ ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పు9 9వ తరగతి నుండి 12 వ తరగతి వరకు నాలుగేళ్లపాటు ఒక్కో విద్యార్థికి రూ.48 వేల వరకు ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థులు పట్టుదలతో చదువుకోవడం వల్లనే మోటకట్ల హైస్కూల్ కు పాఠశాల చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఉపకార వేతనాలు పొందడానికి అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీపూజ

గాలివీడు, మార్చి 6(ప్రభాతవార్త):
పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతీపూజ నిర్వహించారు. శుక్రవారం గాలివీడు పట్టణంలోని పెద్దూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తల్లిదండ్రుల కోరిక మేరకు దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ సూచనల మేరకు ఆలయ కమటీ సభ్యుల ఆధ్వర్యంలో సరస్వతీపూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రత్యేక పూలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ పిల్లి నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి పలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

అగ్నిప్రమాద నివారణపై 'మాక్ డ్రిల్'

మదనపల్లెక్రైమ్, మార్చి 6 ప్రభాతవార్త.
అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు రోగులను ఎలా రక్షించాలో తెలియజేస్తూ అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించారు. శనివారం మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉదయంమాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి శివప్ప మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే పానిక్ (కంగారు) అవ్వకుండా, అందుబాటులో ఉన్న వనరులతో మంటలను ఎలా అదుపు చేయాలన్నారు. నర్సులు, వార్డు బాయ్స్, సెక్యూరిటీ సిబ్బందికి స్ట్రెచర్ల వినియోగం, అత్యవసర ద్వారాల ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రిలోని ఫైర్ అలారమ్ సిస్టమ్స్ పనితీరును తనిఖీ చేశారు. ఆసుపత్రి వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సెకన్ల వ్యవధిలో స్పందించడం చాలా ముఖ్యం అన్నారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా సిబ్బందిలో భయం పోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు, ఫైర్ ఆఫీసర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు మార్చి 06 ప్రభాతవార్త:
మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాల సేవలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 11వ అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్ తెలిపారు. శుక్రవారం పీలేరు 11వ అదనపు జిల్లా కోర్టు హాలులో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. ఇందుకు కక్షిదారులను సంప్రదించి పాత కేసుల్లో ఇరు వర్గాల వారిని పిలిపించి కేసులను పరిష్కారమయ్యేలా చూడాలని, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ కి తెలియజేశారు. మెయింటెనెన్స్ కేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, ఇతర కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అధికంగా పరిష్కారం చేయాలని తెలియజేశారు. పిట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఎక్కువ పరిష్కరించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, జ్యూడిషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జి శారద, రాయచోటి డిఎస్పి, పీలేరు, చౌడేపల్లి సిఐలు, ఇతర మండలాల ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సైలు, ఏడీజే కోర్టు ఏపీపీలు శివప్రసాద్ రెడ్డి, శారద, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

అభివృద్ధి పనులతో తంబళ్లపల్లెకు మహర్దశ.

తంబళ్లపల్లె. మార్చ్ 6 ప్రభాతవార్త ః
నియోజకవర్గ కేంద్రంతో పాటు పరసతోపు పంచాయతీలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులతో తంబళ్లపల్లెకు మహర్దశ పట్టనున్నట్లు డ్వామా పీడీ వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండ్ కాలనీ సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2047 విజన్ లో భాగంగా రూ 70 లక్షలతో తొలివిడతగా బస్టాండ్ కాలనీ, శ్రీనివాస కాలనీ, ఇట్నే వారి పల్లి కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు శరవేగంగా జరగడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంలో పూర్తి స్థాయిలో సిసి రోడ్ల నిర్మాణాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తి చేయడానికి చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు నాణ్యత లోపం లేకుండా స్థానిక ప్రజల సమన్వయంతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీలో కోనేరు మరమ్మతు పనులు వేగవంతం చేసి కోనేరు సర్వాంగ సుందరంగా తయారు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ డిఇ మునిరాజ్, ఏఈ వెంకటరమణ, అభివృద్ధి పనుల స్పెషలాఫీసర్ రెడ్డప్ప, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టి ఏ బాల గంగాధర్, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, ఐసుల కృష్ణ, 20 47 విజన్ సభ్యులు రమణమ్మ, తిప్పమ్మ, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సమాజంలో పోలీసుల పాత్రపై అవగాహన

ముద్దనూరు, మార్చి 06 ప్రభాతవార్త:
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు, సమాజంలో పోలీసుల పాత్ర, వారి సేవలు మహిళ భద్రతపై అవగాహన కల్పించినట్లు సిఐ నగేష్ బాబు తెలిపారు. బాలికలపై జరిగే నేరాలను కట్టడి చేయడానికి ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులలో పాల్గొన్నారు.

విన్నర్స్ ఆర్‌బిల్ట్ బై హ్యాబిట్స్‌పై విద్యార్థులతో ఇంట్రాక్షన్

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త
స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సఫాలా కార్యక్రమంలో భాగంగా" విన్నర్స్ ఆర్ బిల్ట్ బై హ్యాబిట్స్ " పై అభిషేక్ సింగంశెట్టి విద్యార్థినీ విద్యార్థులతో ఇంట్రాక్షన్ నిర్వహించారు. జీవితంలో ఉన్నత స్థానంలో చేరాలంటే ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని ఆరోగ్య సంరక్షణ పట్ల క్రమశిక్షణ ఎప్పుడు కలిగి ఉంటాడో అప్పుడే తను విజయం సాధించే దానికి అవకాశం ఉంటుందని, విద్యార్థి జీవితంలో చెడు అలవాటులకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఒక వయసు వచ్చేంతవరకు కాన్షియస్ లో మెదడును పనిచేయించాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, మొబైల్ ఫోన్లకు అడిక్షన్ కాకూడదని దానివలన విలువైన సమయాన్ని నష్టపోతామని, అలాగే ఎటువంటి వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి మరియు చుట్టుపక్కల వారితో ఎలా స్నేహభావాలను కలిగి ఉండాలో తెలియజేశారు. తల్లిదండ్రులు మరియు గురువుల యొక్క ప్రాముఖ్యతను చాలా వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి. శేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణ్ ఇంద్ర శేఖర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని పాటించాలి : ఏఎస్పి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 6, ప్రభాతవార్త
శుక్రవారం స్థానిక ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఏఎస్పి విబు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ మత సామరస్యం పాటిస్తూ సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో వుండాలని సూచించారు. అనంతరం వన్ టౌన్ సిఐ టి.వి. కొండారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లిం సోదరులు ఈ మాసంలో ఎంతో నిష్టగా ఉపవాస దీక్షలు నిర్వహించి అల్లాహ్ పై భక్తి విశ్వాసాలు నిరూపించుకుంటారని వివరించారు. ముస్లిం సోదరులు పూర్వీకుల ఆచారాలను భావితరాలకు అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను పరిగణలోకి తీసుకోకుండా మత సామరస్యమతో మెలగాలని సూచించారు. అనంతరం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసం లో రోజా వుండటం వలన దేవునిపై భక్తి, విశ్వాసాలు, పేదల కష్టాలు తెలుస్తాయన్నారు. కావున ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ మాసంలో ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. అనంతరం పాల్గొన్న అతిథులకు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఆయూబ్ ఖాన్, కడప జిల్లా ఇంచార్జ్ జాకీర్ ఉమ్రి, ప్రొద్దుటూరు ఇంచార్జ్ హుస్సేన్ బాష, సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

పుంగనూరు, సదుం, సోముల
పుంగనూరు రూరల్, వాయల్పాడు, కలకడ

ఇంటర్వ్యూ తేదీ : 08.03.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086